# పిల్లలపై చదువుల భారాన్ని తగ్గించటమెలా?

డా॥ దేశినేని వేంకటేశ్వరరావు
ఎడ్యుకేషనల్ సైకాలజిస్ట్

ఎమెస్కో

# మొదటి విభాగం

‘భారం పడకుండా నేర్పటం (Learning without burden)’ అనేది ప్రొఫెసర్ యశ్‌పాల్ కమిటీ రిపోర్టుకు పెట్టిన పేరు. చదువుల పేరుతో పిల్లలపై మోపుతున్న భారానికి మూలకారణాలను చాలా లోతుగా విశ్లేషించి పరిష్కారాలను సూచించిన రిపోర్ట్ ఇది. ఈ రిపోర్ట్ 1993 లో వెలువడినప్పటికీ, ఇందులో చర్చించిన సమస్యలు, పరిష్కార మార్గాలు నేటికీ తగినవిగా భావించి, అందులోని ప్రధానమైన అంశాలను చర్చించడానికి ఉద్దేశించిన విభాగమిది. పిల్లలపై పడే పుస్తకాల బ్యాగుల భారమనేది మొత్తం సమస్యలో కేవలం ఒక భాగానికి మాత్రమే సంబంధించినదని చదువులపట్ల మనకుండే అభిప్రాయాలు, నమ్మకాలు మొదలు  సిలబస్ రూపకల్పన, పాఠ్యాంశాల ఎంపిక, బోధనాభ్యసన ప్రక్రియ తీరుతెన్నుల వంటి అంశాలనేకం భారాన్ని ప్రభావితం చేస్తాయని, అభిప్రాయపడుతూ వాటన్నింటిలో మార్పులు రానంతవరకు పిల్లలపై చదువుల పేరుతో పడుతున్న భారాన్ని తగ్గించటం సాధ్యం కాదనే విషయాన్ని ఈ రిపోర్టు ఎత్తి చూపింది. పిల్లల శరీరాలపై పడే భారం గురించేగాక, పిల్లల మనసులపై పడుతున్న భారాన్ని తగ్గించటానికి ఉపయోగపడే పలు ఆలోచనలు ఇందులో ఉన్నాయి.


# పిల్లలపై భారాన్ని తగ్గించటమెలా?

"చదువు పేరుతో పిల్లలపై మోపుతున్న భారం రోజురోజుకూ పెరుగుతున్నది. పిల్లలపై వారి శక్తికి మించిన భారాన్ని మోపటం వల్ల చదువనేది, నేర్చుకోవటమనేది 'బండచాకిరీ' గా మారింది. ఇది ఎంతో ఆందోళనకరమైన అంశం. ఆటపాటలు, సహపాఠ్య (Co-Curricular), పాఠ్యేతర (Extra Curricular) కార్యక్రమాలతో పాటు సమాజంతో అనుసంధానమై జరిగే కార్యక్రమాలకు ఎక్కువ విలువ ఇవ్వాల్సిన అవసరమున్నది."


ఈ మాటలు ప్రస్తుత విద్యావిధానంపై విమర్శకులు వెలిబుచ్చిన అభిప్రాయాలు కావు! పిల్లలపై చదువు భారాన్ని తగ్గించటమెలాగో మార్గాలు సూచించాల్సిందిగా కోరుతూ మార్చి 1, 1992 న కేంద్రమానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ జాతీయ సలహామండలి (National Advisory Committe) ని ఏర్పాటు చేస్తూ వెలిబుచ్చిన అభిప్రాయాలు!! ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ యశ్‌పాల్ నేతృత్వంలో ఎనిమిది మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తూ, పాఠశాలస్థాయిలో పిల్లలపై భారాన్ని తగ్గించే మార్గాలతో పాటు, చదువులో నాణ్యతను పెంచటానికి, నైపుణ్యాల పెంపుదలకు, జీవితాంతం నేర్చుకోవటం పట్ల ఆపేక్షను రగిలించటానికి సూచనలు, సలహాలను ప్రభుత్వం కోరింది.

పిల్లలపై భారాన్ని తగ్గించటం, చదువుల్లో నాణ్యతను పెంచటం ఎలాగనే అంశంపై యశ్‌పాల్ కమిటీ దేశవ్యాప్తంగా పలు మార్గాలలో సమాచారాన్ని సేకరించింది. టీచర్లు, హెడ్‌మాస్టర్లు, ప్రిన్సిపాళ్లు, పుస్తక రచయితలు, కరిక్యులమ్ రూపకర్తలు, పుస్తక ప్రచురణకర్తలు, శాస్త్రవేత్తలు, స్వచ్ఛందసంస్థలు....... ఇలా పిల్లల చదువుతో సంబంధం ఉందనిపించిన ప్రతి ఒక్కరి నుంచి ఈ కమిటీ సూచనలు, సలహాలు తీసుకున్నది.

దేశంలోని వివిధ రాష్ట్రాలలో అమల్లో ఉన్న పుస్తకాలను, అందలి పాఠాలను కూలంకషంగా పరిశీలించింది. చివరగా 15 జులై, 1993న ప్రొఫెసర్ యశ్‌పాల్, కమిటీ రిపోర్టును ప్రభుత్వానికి సమర్పించారు. అప్పటి మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి అర్జున్‌సింగ్‌ను ఉద్దేశించి రాసిన లేఖలో 'రిపోర్టు' తయారు చేయటం చాలా 'కష్టమైన' ప్రక్రియగా భావించినట్లుగా ప్రొఫెసర్ యశ్‌పాల్ తెలిపారు. ఇందుకు




నోట్‌బుక్స్ విషయానికి వచ్చేసరికి సబ్జెక్టులవారీగా రకాలు ఉండే అవకాశం ఉంది. ఉదాహరణకు మేథ్స్ కోసం Unruled, సైన్స్ కోసం one side, రైటింగ్ ప్రాక్టీస్ కోసం Double Ruled లేదా Broad Ruled ఇలా ఉండవచ్చు. అంటే నిర్దేశించిన విధంగా విడివిడి షీట్స్‌తో రింగ్‌బైండింగ్ రూపంలోని నోట్‌బుక్స్ తీసుకుని, వాటి నుంచి అవసరమైనన్ని పేజీలను డైలీ లిటిల్స్ పేజ్‌బుక్ (నోట్‌బుక్)లోకి మార్చుకోవాలి. ఆయా సబ్జెక్ట్‌ల వారీగా వేరు చేయటానికి సబ్జెక్టువైజ్ షీట్స్ అమర్చుకోవాలి. ఉదాహరణకు సబ్జెక్ట్‌వైజ్‌సీట్స్ కింది విధంగా ఉండవచ్చు.





ప్రతిరోజు ఏయే సబ్జెక్టులలో క్లాస్‌వర్క్, హోంవర్క్ ఉంటుందనే విషయాన్ని ఇండెక్స్ పేజీగా కింది విధంగా ఉండవచ్చు.

## లిటిల్స్ పేజ్‌బుక్ (నోట్‌బుక్)

## Index

| తేది | సబ్జెక్ట్ వైజ్ పేజీలు | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | మేథ్స్ | సైన్స్ | సోషల్ | లాంగ్వేజ్ -1 | లాంగ్వేజ్ -2 | లాంగ్వేజ్ -3 | కంప్యూటర్స్ | జికె | Moral Educa-tion | ఇతరాలు |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |




**సబ్జెక్ట్‌వైజ్ లిటిల్స్ పేజ్‌బుక్ (నోటుబుక్స్)**

ప్రాజెక్ట్‌వర్క్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ వంటివి పైన సూచించిన లిటిల్స్ పేజ్‌బుక్ (నోట్‌బుక్)లోనే అమర్చవచ్చు. పేపర్‌సైజ్‌లో బాగా తేడా ఉంటే అందుకోసం విడిగా లిటిల్స్ పేజ్‌బుక్ (నోట్‌బుక్) వాడవచ్చు.


డైలీ లిటిల్స్ పేజ్‌బుక్ (వర్క్‌బుక్/టెక్స్ట్‌బుక్) ఆయా సబ్జెక్టులను వేరు చేయటానికి సబ్జెక్ట్ వైజ్ షీట్స్ కింది రూపంలో ఉండాలి.

**మేథ్స్**

**సైన్స్**

**సోషల్**

**లాంగ్వేజ్ –1**



**లాంగ్వేజ్ – 2**

**లాంగ్వేజ్ – 3**

**కంపూటర్స్**

**జి.కె**

**మోరల్ ఎడ్యుకేషన్**

**ఇతరాలు**

డైలీ లిటిల్స్ పేజ్‌బుక్ (వర్క్‌బుక్/టెక్స్ట్‌బుక్)/–సబ్జెక్ట్ వైజ్ షీట్స్ – ఇండెక్స్ రూపంలో


ఉదా :


| **Mathematics** | |
|---|---|
| **Date** | **Topic** |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |

డైలీ లిటిల్స్ పేజ్‌బుక్ (వర్క్‌బుక్/టెక్ట్స్‌బుక్)–స్టూడెంట్ డేటా షీట్ –
ఇండెక్స్‌కు ముందు పేజీ

| STUDENT DATE SHEET |
|---|
| పేరు – తరగతి – సెక్షన్ – రోల్‌నెం – జన్మతేది – అడ్మిషన్ నెం. బ్లడ్‌గ్రూప్ – ఆధార్ నెం – తల్లిదండ్రుల పేర్లు, వృత్తి ఉద్యోగవివరాలు – అడ్రస్ – ఫోన్‌నెం – ఇమెయిల్ – ట్రాన్స్ పోర్ట్ వివరాలు – గుర్తింపు చిహ్నాలు – అదే పాఠశాలలో చదివే అన్నదమ్ములు/అక్క చెల్లెళ్ల వివరాలు. |

**2. నోట్‌బుక్స్ (క్లాస్‌వర్క్, హోంవర్క్), ప్రాజెక్ట్‌వర్క్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మొ॥నవి (లిటిల్స్ పేజ్‌బుక్ రూపంలో)**







డైలీ లిటిల్స్ పేజ్‌బుక్ (వర్క్‌బుక్/టెక్స్ట్‌బుక్) ఆయా సబ్జెక్టులను వేరు చేయటానికి సబ్జెక్ట్ వైజ్ షీట్స్ (మోడల్)

**మేథ్స్**

**సైన్స్**

**సోషల్**

**లాంగ్వేజ్ –1**



**లాంగ్వేజ్ – 2**

**లాంగ్వేజ్ – 3**


**కంప్యూటర్స్**

**జి.కె**

**మోరల్ ఎడ్యుకేషన్**

**ఇతరాలు**

డైలీ లిటిల్స్ పేజ్‌బుక్ (నోట్‌బుక్) – స్కూల్ డైరీ షీట్



## స్కూల్ డైరీ షీట్ – సమాచారం

| **Today's Homework** | |
|---|---|
| **Date** | **Subjectwise Homework** |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |

**Teacher Signature** **Parent Signature**

## డైలీ లిటిల్స్ పేజ్‌బుక్ నోట్‌బుక్ ఇండెక్స్ పేజీ

## Index

| **Date** | సబ్జెక్ట్ వైజ్ – కావాల్సిన పేజీలు (స్కూల్‌లో రోజువారీగా నోట్ చేసుకోవటానికి) | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | మేథ్స్ | సైన్స్ | సోషల్ | లాంగ్వేజ్ –1 | లాంగ్వేజ్ –2 | లాంగ్వేజ్ –3 | కంప్యూటర్స్ | జికె | మోరల్ ఎడ్యుకేషన్ | ఇతరాలు |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |

**3. ఇంటి దగ్గర తల్లిదండ్రులు పిల్లలకు సాయం చేయాల్సినవి.**

1. డైలీ లిటిల్స్ పేజ్‌బుక్ (టెక్ట్స్ బుక్/వర్క్‌బుక్)లోని ఇండెక్స్ పేజీలో టీచర్లు సూచించిన విధంగా ఆయా సబ్జెక్టు టాపిక్స్‌ను పిల్లలు తీసుకెళ్లేలా చూడటం. పూర్తయిన టాపిక్స్‌ను సబ్జెక్ట్‌వైజ్ టెక్ట్స్‌బుక్స్/వర్క్‌బుక్స్‌లోకి మార్పించటం.
2. లిటిల్స్ పేజ్‌బుక్ (నోట్‌బుక్)లో ఇండెక్స్‌లో టీచర్లు సూచించినట్లుగా ఆయా సబ్జెక్టుల్లో క్లాస్‌వర్క్/హోంవర్క్ చేసుకోవటానికి అవసరమైనన్ని షీట్స్‌ను సబ్జెక్టుల వారీగా అమర్చుకోవటంలో సాయం చేయటం – పూర్తయిన క్లాస్‌వర్క్/హోంవర్క్ పేజీలను సబ్జెక్ట్‌వైజ్ నోట్‌బుక్స్‌లోకి మార్చుకునేలా చూడటం.
3. లిటిల్స్ పేజ్‌బుక్ (నోట్‌బుక్)లోని స్కూల్ డైరీషీట్‌లో సంతకం చేయటం. టీచర్లు సూచించిన హోంవర్క్‌ను పిల్లలు పూర్తిచేసేలా చూడటం.
4. స్కూల్‌డైరీ షీట్‌లో టీచర్లు సూచించిన విధంగా ఏవైనా ప్రత్యేక అంశాలలో పిల్లలకు సాయం చేయటం.

ఈ పద్ధతిని ఆచరణలో పెట్టేటపుడు మొదట కొన్ని రోజులపాటు ఇబ్బందిగా ఉండవచ్చు. ఒకసారి ఈ పద్ధతికి అలవాటు పడితే పుస్తకాల బ్యాగు బరువుల నుంచి పిల్లలు పూర్తిగా బయటపడినట్లే. ప్రాథమిక తరగతుల్లోని పిల్లలకు టీచర్లు, తల్లిదండ్రుల నుంచి ఎక్కువ సహకారం అవసరం పడుతుంది, ఉన్నత తరగతుల్లో పిల్లలు ఏరోజుకారోజు 'టైంటేబుల్' ప్రకారం 'లిటిల్స్ పేజ్‌బుక్స్'ను తీసుకెళ్లేలా ప్రోత్సహిస్తే సరిపోతుంది. 'లిటిల్స్ పేజ్‌బుక్స్' అనే ఈరూపంలోకి టెక్స్‌బుక్స్‌ను, నోట్‌బుక్స్‌ను, స్కూల్ డైరీలను 'రీడిజైన్' చేయటంలో, అమలు చేయటంలో కొన్ని సాధక బాధకాలు ఉన్నప్పటికీ, వాటిని అధిగమించటం అసాధ్యం కాదు! పిల్లలపై పుస్తకాల బ్యాగుల భారాన్ని తగ్గించటమే తక్షణ కర్తవ్యంగా తల్లిదండ్రులు, టీచర్లు, స్కూల్ యాజమాన్యాలు, ప్రభుత్వం పరస్పర సహకార భావంతో పనిచేయటం అవసరం.